## సంభంధమైన కట్టడపురాయి నెం: 153

# పునరుద్ధానము యొక్క సంపూర్ణతకు వెళ్ళే మార్గములోయున్నాము.

## (On The Way to the Fullness of the Resurrection)

“ఇదిగో మీకు ఒక మర్మమును తెలుపుచున్నాను, మనమందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూరమ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు. మనము మార్పు పొందుదుము.. క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొన వలసియున్నది; మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించుకొన వలసియున్నది (1 కొరింథీ 15:51-53).

దీనిని గూర్చి దేవుని యొక్క ప్రవక్తఏమన్నాడో విందాము:

గమనించండి. ఆత్మ ద్వారా నడిపించబడి, పునరుద్ధానము యొక్క సంపూర్ణతకు వెళ్ళే మార్గములో మనము యున్నాము. (1)

మనము అంత్యకాలములో యున్నామని నీవు చూడలేవా? అది అంతయూ సమాప్తమైనది. తరువాత సంగతి ఒక ఊడ్చి వేయబడుట.. ఆ చిన్న గుంపు ఏకముగా. ఆమె ఏకముగా సమకూర్చబడిన వెంటనే, ఒక నెలలో లేక ఆ ప్రకారములో ఆమె వెళ్ళి పోతుంది. మంచిది, మనము అంతములో యున్నాము. అక్కడ ఎక్కడా ఏ నిరీక్షణ మిగిలి యుండలేదు. ప్రజలారా, క్రీస్తు నొరకు పరుగెత్తండి! (అ॥కా॥ 1:1-11). (2)

తరువాత, గుర్తుంచుకోండి, ఆయన రాకముందు మనము వెళ్ళినట్లైతే మనము ఆయన యొక్క సన్నిధిలో పైనయుంటాము, లేక ఇతరులు మార్పుచెందక ముందు లేపబడతాము. “దేవుని బూరతో పరలోకమునుండి ప్రభువుదిగివచ్చును, క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమైనిలిచియుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము.” (1థెస్స. 4:13-17). పునరుత్థానము యొక్క

క్రమము వైపుచూడండి. చూడండి, మనప్రియులను చూచుటకు మనము చాలా కాలము నుండి ఎదురు చూస్తున్నామని దేవునికి తెలుసు, మనము మొదటగా ఆయనను కలుసుకొనుటకు అక్కడకు వెళ్ళినట్లైతే, మనతల్లిగాని తండ్రిగాని, లేక మిగిలినవారు అక్కడయున్నారా అని మనము చూస్తాము. అయితే పరిశుద్ధాత్ముడు ఆయన జ్ఞానములో, చూడండి? మొదట మనము ఒకరిని ఒకరు కలుసుకొంటాము, తరువాత మనము అక్కడకు వెళ్ళినప్పుడు, "ఆశ్చర్యమైన కృప" అని పాడతాము, అప్పుడు ఒక ఆరాధనా సమయము అక్కడ ఉండబోవుచున్నది. (3)

ఆ కడపటి బూర ఊదబడువరకు. నీకు తెలుసా, మనము మధ్యాకాశములో ప్రభువును కలుసుకొనుటకు ఏకముగా కొనిపోబడుదుము. దానిని గూర్చి ఆలోచించండి. తప్పిపోయిన ప్రజలు,వారు ఇంకెంతమాత్రము నిన్ను చూడలేరు. అయితే నీవు మిగిలిన వారందరితో ఏకము కాబోవు చున్నాను. "ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచి యుండు మనము, నిద్రించిన వారి కంటే ముందుగా ఆయన సన్నిధిని చేరము (లేక అడ్డగించము,) నిద్రించిన వారిని అడ్డగించము". చనిపోలేదు. లేదు, క్రైస్తవులు చనిపోరు. వారు కొంచెము విశ్రాంతి తీసుకొను చున్నారు; అంతవరకే, ఓ అయ్యో, మరియు దేవుని యొక్క బూర మ్రోగుతుంది. క్రీస్తునందున్న మృతులు మొదట లేతురు, అనేకులకు కనబడతారు....అకస్మాత్తుగా నీవు నిలబడి చూచుట జరుగుతుంది, బాగుంది, అక్కడ ఒక సోదరుడున్నాడు. అది ఎంతో దీర్ఘకాలముండదని నీకు తెలుసు. కొన్ని నిమిషములలో, ఒక రెప్పపాటులో మనము మార్పు చెందుతాము, వారితో ఏకమై భూమిమీద అదృశ్యమై పోతాము, మరియు మధ్యాకాశములో ప్రభువును ఎదుర్కొనుటకు కొనిపో బడుదుము. (1 కొరింథీ 15:51-55). (4) వారు సమాధులు తెరువబడతాయి అని చెప్పినపుడు, సమాధులు ఎలా తెరువబడతాయి... దానిలోనికి వెళ్ళుటకు నాకు సమయములేదు. నేను కోరునది ఏమనగా, నేను దేవుని యొక్క సామాన్యతను సరిగ్గా మీకు చూపించుటకు, నేను దీనిని తీసికొనబోవుచున్నాను. ఆ కాల్షియం, పొటాష్, సమస్తమూ.... నీలోయున్న ఈ సమస్తమా, ఈ పధార్ధములన్నీ కేవలము ఒక చెంచాడు... అది నిజము. మరియు ఆత్మ మరియు జీవము మీద, అది దేనిని బ్రద్దలు చేస్తుంది. దేవుడు మాట్లాడును మరియు ఎత్తబడుట వస్తుంది. దేవదూతలు

క్రిందికి దిగివచ్చి సమాధులను పారలతో బయటకు త్రవ్వి, మృతమైన శివములను బయటకు తీయుటకాదు. అది ఏమిటి? ఆరంభములోనే అది పాపములో పుట్టి యున్నది. కాని ఒక క్రొత్తది దాని రూపములో తయారు చేయబడుతుంది. (1కొరింధీ 15:35-50).

సోదరుడు బ్రెన్‌హాం కు చేయబడిన ప్రశ్న: అది పునరుత్థానములో ఏ పోలికలో యుంటుంది? మనము యుండియున్నట్లుగా మనము క్రిందకు వెళ్ళి యున్నాము ఖచ్చితముగా, పునరుత్థానము... సరిగ్గా దానిని ఆలోచన చెయ్యండి. ఈ పుస్తకము నేల మీద పడుతుంది. నేను ఒక భిన్నమైన పుస్తకముగా, దానిని నేను తీసుకొంటాను, మరియు దానిస్థానములో మరొక దానిని యుంచుతాను, అది పునరుత్థానము కాదు. పునరుద్ధానమనగా, "క్రిందికి వెళ్ళియున్న దానినే పైకి తెచ్చుటయై యున్నది". యేసు పునరుత్థానము చెందియున్నట్లుగా? వారు ఆయనను గుర్తించారా? అదే యేసు, వారితోనిలబడియున్నాదా? "మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూసితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి". (అ॥కా॥ 1:9-11). నీవు ఒక మనిషిగా శరీరములో చనిపోతావు, మరియు నీవు ఒక మనిషిగా శరీరముతో తిరిగిలేస్తావు. అది సరిగ్గా ఖచ్చితముగా, కాబట్టి పునరుద్ధానము సరిగ్గా అదియే ఈస్టర్ ఉదయమున ఆయన తిరిగి లేచాడు, మరియు మత్తయి 27 అ? చెపుతుంది. నిద్రించిన అనేక మంది పరిశుద్ధలు శరీరములు లేచెను. వారు సమాధులలోనుండి బయటకు వచ్చి. ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి, అనేకులకు అగపడిరి (మత్తయి 27:51-53) అది చేయవలసిన ఒకే కార్యమేమనగా, దేవుని యొక్క కాలచక్రము కొరకు, దేవుని కుమారుడు ఎ తిరిగివచ్చువరకు చుట్టూ తేలియాడవలసి యున్నది. ఆయనను జ్ఞాపకము చేసుకొంటూ, క్రీస్తులో చనిపోయిన సజీవమైన ప్రతి జీవి, తిరిగి పైకి వస్తుంది, ఓ, నేనునామార్గము యొక్క అంతములో, ఆయనే పునరుద్ధానము మరియు జీవము అని జ్ఞాపకము చేసికొంటూ, నేను ఆయన సన్నిధిలో చనిపోగోరు చున్నాను (యోహాను 11:25-26). ఆయనే ఆ వ్యక్తి.

సంఘము ఆస్థానమునకు చేరుకొన్నప్పుడు, క్రీస్తు అనగా మనకు ఎంతో భావమైనప్పుడు, ఆయన సన్నిధి గూర్చి మరియు ఒకరితో ఒకరము, దాహము నకు

వచ్చినప్పుడు, అది జీవము నిచ్చు మూలమై యున్నది. మరణము సహితము అక్కడ ఓడిపోతుంది. ఏదయ్యమునిన్ను దాటి నీ మీదుగా వెళ్ళలేదు. ఓ, ఎలాటి నిరీక్షణ, ఎలాటి స్థానము! మనలను మనము తాజా పర్చుకొనుట, అలాగు చేయుట ద్వారా మన కొరకు దానిని సాధ్యపర్చిన వాడు క్రీస్తేనని జ్ఞాపకము చేసికొనుట, ఈ కార్యములను మన కొరకు చేసినవాడు ఆయనే మనము తప్పక ఆయనను జ్ఞాపకము చేసుకోవాలి. ఏలయనగా గుర్తుంచుకోండి. ఒకప్పుడు మనము దేవుడు లేని వారముగా, దూరస్థులుగా, అన్యులుగా.. మూగ బోమ్మలతో కొట్టుకొని పోతిమి, కాని గుర్తుంచుకోండి, క్రీస్తు చనిపోయినది యూదుల కొరకే కాదు, ఆదాము జాతిలో పతనమైన ప్రతి జీవికొరకు, క్రీస్తుచనిపోయాడు (హెబ్రీ. 2:8-10)

అబ్రహామును ఆయన ఎలా నీతిమంతుడిగా తీర్చిదిద్దియున్నాడో, దేవుడు అబ్రహాము ద్వారా చూపించాడు. అదికాండము 12వ అధ్యాయము మరియు క్రిందకు వెళితే 16వ అధ్యాయములో శుద్ధీకరణము ద్వారా ఆయన నిభంధనను స్థిరపర్చెను 17వ అధ్యాయములో, ఆయన స్థనముల నుండి పోషించనిచ్చాడు. పరిశుద్ధాత్మను వేడుకొననిచ్చాడు. అప్పుడు ఆయన నిర్ధారించాడు. లేక అతనిని స్థానములో యుంచాడు, అబ్రహామును తీసుకొని అతని పేరును అబ్రాము నుండి అబ్రహాముగా మార్పుచేసి యున్నాడు. ఆయన పేరులో ఒక భాగమును అతనికి ఇచ్చాడు. ఎలోహిం, (హేమ్) దాని తరువాత మనము కనుగొనునదేమనగా, ఆయన అబ్రహాముకు కనపడ్డాడు (ఆది 18:9-15)

ఇప్పుడు, ఆయన సంతానమునకు, ఆయన ఎలా ఆ విధముగా చేసియున్నాడో గమనించండి (గలతీ 3:7,29), అబ్రహాము యొక్క సంతానము నీతికరణము గుండా, శుద్ధీకరణము గుండా, పరిశు ద్ధాత్మ యొక్క బాప్తిస్మముగుండా వచ్చియున్నది; ఆయన నామము యొక్క ప్రత్యక్షత, ఆయన ఎవరో బయలు పర్చుట, (ఆయన ఎవరో ఆ ప్రత్యక్షత? యేసుక్రీస్తు), ఆయన నామములో బాప్తిస్మము, ఆ లాగున ప్రత్యక్షత, ఆయన పేరును ఆయన సంఘముతో విభజించుకొనుట, వారిని బయటకు పిలుచుట, తరువాత ఆయన ఏమిచేశాడు? అదే సంఘమును ఆయన పేరుతో పిలిచాడు, యేసునామము, ఆయన ఏమిచేసి యున్నాడు? ఆయన అబ్రహామునకు కనబడిన అదే రూపములో చేసియున్నట్లుగా. అతని వెనుకయుండి ఆత్మలను వివేచించాడు.

ఆయన చేయలేదా? అదేనామములో, అదే కార్యములో, అదే రూపములో ఆయన ప్రత్యక్షమయ్యాడు. మనము సరిగ్గా రహదారి యొక్క అంతములో యున్నాము.

ఏమి సంభవించినదో, ఇప్పుడు గమనించండి. ఆయన దానిని చేసినపుడు, సంఘమునకు మార్పురాకముందు, సంఘమునకు (అబ్రహాము మరియు శారా) అది సంఘమునకు ఆయన ఇచ్చిన చివరి సూచనయైయున్నది (అది 20) ఇప్పుడు దేవుని యొక్క దూత స్త్రీకి మర్మము తెలియ చేసినపుడు (ఆమె సంఘమునకు ప్రాతినిధ్యం వహించింది). ఆమె కనీసము దానిని నమ్మలేక పోయింది. ఆమె సరిగ్గాతనలో తాను నవ్వుకొని యున్నది. "శారా ఎందుకు నవ్వింది? అని దూత అన్నాడు. ఆమె తనలో తాను ఎందుకు ఆలాగున తలంచింది? ఆమె ఎందుకు దానిని చెప్పింది?" ఇప్పుడు, గమనించండి. అబ్రహాము మరియు శారాకు ఏదైనా సంభవించక ముందు అది చివరి సూచనయై యున్నది (18:9-15)

ఇప్పుడు, ఒక సారి నేను ఇక్కడ భోధించియున్నాను, మరియు దేవుడు వారిని ఒక్క యవ్వన పురుషుడిగా ఒక యవ్వనస్త్రీగా మార్చియున్నాడని నేను చెప్పాను. దానిని ఋజువు చేయుటకు, ఆమె గెరారుకు చిన్న ప్రయాణము వారు చేసియున్నారు, మరియు అభిమెలెకు, ఫిలిస్తీయరాజు, శారాతో ప్రేమలో పడి, ఆమెను వివాహము చేసికొనగోరాడు. నిజానికి, ఆమె మరలా అందమైన యవ్వన స్త్రీగా మారినది. గమనించండి, ఆయన ఒకటి చేయవలసి యుండెను; ఆయన ఆమెను మార్చవలసి యుండెను. ఆయన కేవలము వారిని, ఆమెను మరియు అతనిని తిరిగి ఒకయవ్వనస్త్రీగా, పురుషునిగా చేయలేదుబీ ఆయన దానిని చేయలేదు; ఏలయనగా వారిని అలాగున చేస్తే. అదే ఉనికిని కలిగి యుండేవారు చూడండి. ఏలయనగా ఒక యవ్వనస్థుడుగా యున్నప్పుడు, పదహారు సంవత్సరముల వయస్సులో అతడుఆమెను వివాహము చేసికొన్నాడు, మరియు వారి జీవితమంతా పిల్లలు లేకుండా జీవించారు. బాగుంది. ఆయన వారిని అలాగునే ఉంచితే, అదే సంగతి మరలా జరిగేది. కాని ఆయన భిన్నమైన ఒక దానిని చేయవలసియుండెను. ఈ బిడ్డను కలిగియుండునట్లుగా ఆయన వారిని మార్చవలసియుండెను. వారు పొందబోవు వాగ్దాన కుమారుడు. అయితే ఆయన వారి పూర్తి క్రమమును మార్చవలసి యుండెను. కుమారుని పొందునట్లుగా వారిని తిరిగి యవ్వనస్థులుగా మార్చెను.

గుర్తుంచుకోండి. ఆ గురుతు అబ్రహాము మరియు అతని గుంపుకు సంపూర్ణముగా ప్రత్యక్షపర్చబడిన తరువాత, అప్పుడు తరువాత వచ్చే విషయము, ఆ మార్పుయై యున్నది. ఇప్పుడు మనము నీతికరణముగుండా, శుద్ధీకరణము గుండా, పరిశుద్ధాత్మ బాప్తిస్మము గుండా, కుమారుని స్థానములో యుంచుట గుండా. సమస్తమును చూసియున్నాము. ఆయన చెప్పినట్లుగా, ఆయన సన్నిధిలో యుండి హృదయము యొక్క తలంపులను వివేచించియున్నాము. ఆయన యొక్క అద్భుతములు, మరియు సూచక క్రియలు, ఆయన చెప్పినట్లుగా, సొదొమ దినములలో జరిగియున్నట్లుగా. 'మనుష్యకుమారుని రాకడలోనూ జరుగును" (లూకా 17:30) ఇప్పుడే అది సంభవించుటను మనము చూస్తాము. తరువాత సంగతి ఏమిటి? శరీరము యొక్క మార్పు, ఇప్పుడు, అది చూపునదేమనగా రానైయున్న కుమారుని కొరకు ఎదురు చూస్తున్నాము. మహిమ, అది నిజమేనా? మనము ఈ శరీరములలో ఆయనను కలుసుకొనలేము. మన శరీరములు యవ్వన పురుషల వలె, యవ్వన స్త్రీల వలె మారినప్పటికి, ఇంకను మనము ఆయనను కలుసుకొనలేము, కారణము ఆయనను మనము మధ్యాకాశములో కలుసుకొనవలసి యున్నది. తిరిగి యవ్వన పురుషులుగా మరియు స్త్రీలుగా మార్పు చెందుటయేగాక, అక్కడ ఇంకా ఏదో జరగవలసి యున్నది, మనము తప్పక మార్పు చెంది, ఆయనను కలుసుకొనుటకు మధ్యాకాశమునకు కొనిపోబడతాము, మరియు తరువాత కార్యము, సంఘము కాని పోబడుట, మరియు నిద్రించుచున్న పరిశుద్ధుల శరీరములు మధ్యాకాశములో ప్రభువైన యేసునుం కలుసుకొనుటకు మార్పుచెందుట. (9)

సంఘమా, నిన్ను నీవు సంఘశాఖ మరియు ఈ లోకము యొక్క అన్ని మురికి కార్యముల నుండి వేరు చేసుకొన్నట్లైతే, మానవ కల్పితమైన ఆచారములలో నిన్నుయుంచే ఆ కార్యములన్నింటి నుండి, నిన్ను నీవు వేరు చేసికొనుము, పైకిచూడు. సిద్ధపడుము! ఈ దినములలో ఒకదినమున అగ్ని క్రుమ్మరించ బడబోవుచున్నది. ఇదిగో ఆ దృశ్యమును చూచుటకు, దేవుడు ఆయనను రానివ్వబోవుచున్నాడు. ఆయన వచ్చినపుడు నీవు సిద్ధమేనా? సహజాతీతమైన వధువు యొక్క రహస్య ఎత్తబడుట... ఆమె మర్త్యత నుండి అమర్త్యత లోనికి తయారు చేయబడుతుంది; ఒక్కక్షణములో, ఒక్క రెప్పపాటులో మార్పుచెంద బోవుచున్నది. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారి కంటే ముందు చేరము.

మనము మరొక యుగములో ప్రవేశించుచున్నాము; మనము ఎత్తబడు యుగములో ప్రవేశించుచున్నాము. నీకు తెలుసా, సంఘము ఇప్పుడున్న స్థితిలో వెళ్ళలేదు, అది మంచిగా మారలేదు. అది తప్పక బహు అధ్వాన్నముగా మారుతుంది. (2 థెస్స 2:1–3). ఎంత మందికి తెలుసు, ఆమెన్ చెప్పండి. అది తప్పక బహు అధ్వాన్నముగా మారుతుంది, మరియు అది ఈ విధముగా పైకి వెళ్ళలేదు. చూడండి, అది తప్పక దేనిలోనికో మారవలసి యున్నది, మరియు స్నేహితులారా, ఇప్పుడే అది తిన్నగా కదులు చున్నది. అది ముందుకు వెళ్ళుచున్నది. వధువు కొరకు ఆ కదలిక ముందుకు వెళ్ళుచున్నది. అది సత్యమైయున్నది. అది యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు. 'యైయున్నది. (10).

దత్తత యొక్క సంపూర్ణత కొరకు మనము కనిపెట్టుచున్నాము. (రోమా 8:23). ఇది ఎప్పుడు సంభవిస్తుంది? అది మొదటి పునరుత్థానము నొద్ద, అప్పుడు మన దేహములు ఈ నీచమైన జీవుల నుండి, ఆయన సొంత మహిమకరమైన దేహముగా మార్చబడతాయి, ఏలయనగా ఆయన యున్నట్లుగానే మనము ఆయనను చూస్తాము, మరియు మనము ఆయన వలె యుంటాము (1 యోహాను 3:2–3–11)

యేసు అన్నాడు, ఈ కొండతో మాట్లాడు... (మార్కు 11:23) మరియు ఏమి సంభవించి యున్నదో మీకు తెలుసు; ఆ పరిచర్యలోనికే మనము ప్రవేశించు చున్నాము. ఇప్పుడు దారిలో ఎంతో పైగా మనము యున్నాము త్వరలోనే ప్రభువైన యేసు రాకడ యుంటుంది. ఒక్క రెప్పపాటులో ఒక్క క్షణములో ఇక్కడ నుండి మార్పుచెంది వెళ్ళిపోయే ఎత్తబడు విశ్వాసమును, తప్పక మనము సంఘములో కలిగి యుండవలసి యున్నది. లేనిచో మనము వెళ్ళము. అయితే కలత చెందవద్దు, అది తప్పక అక్కడ యుంటుంది. అది అక్కడయుంటుంది. సంఘము యొక్క శక్తి పైకి లేచినపుడు, అది దాని యొక్క సోదరులను తెస్తుందిబీ ఆ సంఘముయొక్క శక్తిపైకి లేచుట ద్వారా అది దానియొక్క సోదరులను తెస్తుంది, సంఘము యొక్క శక్తి ఇతరసోదరులను తెస్తుందిబీ అప్పుడు అక్కడ ఒక సాధారణ పునరుద్ధానము యుంటుంది. మనము దాని కొరకు ముందుకు ఎదురు చూస్తున్నాము(12).

ఆయన గొప్ప, మహిమ కరమైన సన్నిధి భూమిని తాకుతుంది. "ఆయన

మేఘములలో వస్తున్నాడు" (ప్రకటన 1:7) ఓ, దానిని ప్రేమిస్తాను, "మేఘములు". భూమిగుండా ఆయన మహిమ అలలుగా అక్కడ యుంటుంది. మరియు పరిశు ద్ధుల పునరుత్థానము వస్తుంది. వారి హృదయములలో జీవించియున్న ధన్యమైన పరిశుద్ధాత్మ, మరియు వారు చనిపోయి వారిశవములతో అక్కడ పడియున్నారు. మరియు వారి కన్నీళ్ళ మరకలను వారి బుగ్గలపై కలిగియున్నారు మరియు వారు ఆ విధముగా బయటసమాధి లోయుంచబడి యున్నారు. ఆ ఆత్మ యొక్క గొప్పఅల మరియు హూ.... ప్....అలవెంబడి అల.

"మొదటివారు కడపటి వాడగును, కడపటివాడు మొదటివాడగును. (మత్తయి 20:16) అది ఎలాగున ఆ విధానములోయుంటుంది? అదే పునరుత్థానము యొక్క క్రమము. నాముందున్న తరములో ఎవరునూ నాకు తెలియదు లేక నాతరము, తరువాత ఎవరును నాకు తెలియదు. ఈ తరములో వారు నాకు తెలుసు. మరియు అది తిన్నగా క్రిందికి వెళ్ళినట్లుగానే ప్రతి తరము విజయముతో వస్తుంది. "కడపటివారు మొదటి వారగుదురు". నిశ్చయముగా అది ఆ రీతిగా యుండవలసి యున్నది) చూడండి? నా ప్రజలను నేను ఎరుగుదును. తరువాత వ్యక్తి, నా తండ్రి తన ప్రజలను ఎరుగును, ఆయన తాత; ఆయన ప్రజలు, ఆలాగున క్రిందవరకు.

అలవెంబడి అల అల తరువాత అల, అలతరువాత అల, మరియు పరిశు ద్ధులందరూ ప్రతిచోట నుండి పైకి లేస్తారు; అది అద్భుతము కాదా? ఆమెన్ (13)

మరొక ప్రశ్న: ఎత్తబడునప్పుడు వధువు ఒకే స్థలములో ఏకముగా ప్రోగుచేయ బడుతుందా?

అవును, ఒకే స్థలములో వధువు ఏకముగా ప్రోగుచేయబడుతుంది, అయితే పునరుత్థానము వరకు కాదు. ఏలయనగా ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచి యుండు మనము..." ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచి యుండు మనము నిద్రించిన వారి కంటే ముందుగా, విశ్వవ్యాప్తముగా ఆయన సన్నిధిని చేరము (లేక అడ్డ గించము), దేవుని బూరమ్రోగును, క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు మరియు మనము వారితో ఏకముగా ప్రభువును మధ్యాకాశములో కలుసుకొనుటకు "కొనిపోబడుదుము". అందుచేత ప్రభువును

కలుసుకొనుటకు వెళ్ళినపుడు వధువు అంతయూ ఏకముగా యుంటుంది. అది ఏకముగా యుంటుంది, కాని దాని భావము, నిజముగా ఈ విధముగా అందరు ఒకే స్థలములో ఏకముగా యుంటారని కాదు; కారణమేమనగా భూప్రపంచము చుట్టూ వధువు ధూళిలో నిద్రపోవుచున్నది, తూర్పునుండి పడమర వరకు, పడమర నుండి తూర్పు వరకు, మంచు దృవము నుండి ఉష్ణమండలము వరకు. యేసు అన్నారు. మనుష్యకుమారుడు ప్రత్యక్ష మైనపుడు (మత్తయి 24:27:31), ఎందుచేత, అది తూర్పు నుండి పడమరవరకు ప్రకాశించు వెలుగు వలె అది యుంటుంది." మొత్తమునకు, అక్కడ ఒక పునరుద్ధానము, ఒక ఎత్తబడుట మరియు అది దూరముగా వెళ్ళిపోతుంది.

మొదటగా పునరుత్థానము లోనికి వస్తుంది. నిద్రించిన వారి పునరుద్ధానము. ఒక మేల్కొల్పబడు సమయము అక్కడ యుంటుంది. ఇప్పుడు దూళిలో నిద్రించుచున్న వారు, పాపములో నిద్రించుచున్న వారు, ఏలయనగా వారు తిన్నగా ఇప్పుడు నిద్రించుచున్నారు. వారు మరొక వెయ్యిసంవత్సరములు తిరిగి లేవలేదు. అయితే దూళిలో నిద్రించుచున్నవారు మొదటగా మేల్కొల్పబడతారు, మరియు ప్రభువు యొక్క ఎత్తబడు కృపలో ఈ మధ్యమైన శరీరములు కృళ్ళిపోవు శరీరము, తె॥తు॥దారుడు), అమర్త్యతను (కృళ్ళనటువంటి, తె॥తు॥దారడు), ధరించుకొంటాయి. మరియు అప్పుడు మనమందరము ఏకమవుతాము. వారు ఏకమగుట ప్రారంభమైనపుడు, ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము మార్పు చెందుదము (1 థెస్స. 4:15-17).

ఈ మర్త్యమైన శరీరములు మరణమును చూడవు, కాని ఆకస్మాత్తుగా ఒక ఊడ్చివేయబడుట మన మీదుగా వెళుతుంది, మరియు మనము మార్పుచెందుతాము. నీవు అబ్రహాము యుండినట్లుగా తిరిగి, ఒక వృద్ధుని నుండి ఒక యవ్వనస్తుడిగా, ఒక వృద్ధ స్త్రీ నుండి ఒక యవ్వన స్త్రీగా మారతావు. ఈ ఆకస్మికమైన మార్పుఏమిటి? మరియు కొద్ది సేపటికి, నీవు ఒక తలంపువలె ప్రయాణము చేస్తావు. ఎ మరియు ఇది వరకే పునరుద్ధానము చెందిన వారిని చూడగలవు, ఓ, ఎలాటిఘడియ! అప్పుడు మనము వారితో ప్రోగు చేయబడి, ఆకాశమండలములో ప్రభువును ఎదుర్కొనుటకు కొనిపోబడుదుము. నీ యొక్క బాబాయి దక్షిణ కెంటక్కీలో సమాధిచేయబడినను

పరవాలేదు, అతడు. ఇండియానాకు తేబడవలసిన పనిలేదు. దక్షిణ కెంటక్కీ తీసుకొని పోవలసినవాడైయుండగా, ఇండియానాలో సమాధి చేయబడినా పరవాలేదు, అతడు ఎక్కడయున్నప్పటికీ లెక్కకాదు... సముద్రములో చనిపోయిన వారు సముద్రములో నుండి పైకి లేపబడతారు. మైధానములో నాశనము చేయబడి, ఎ సింహముల చేత తినివేయబడినవారు, మండుచున్న అగ్నిగుండములలో విసరివేయబడినవారు, వారి ఎముకలు లేక బూడిద సహితము మిగలదు, వారు పైకి లేస్తారు. వారు రోమ్లో యున్నా, లేక రోమ్లోని మైదానములో యున్నా, లేక వారు దక్షిణాన ఉష్ణమండల అరణ్యములలో యున్నా, లేక ఉత్తరాన గడ్డకట్టే మంచు ప్రాంతములలో యున్నా వారు మృతులలో నుండి లేపబడి, పైకి తేబడతారు, మరియు సజీవులైన వారు ఒకక్షణములో, ఒక రెప్పపాటులో మార్పుచెంది, ఏకముగా కొనిపోబడతారు.

ఆఫ్రికా సువార్త పొలములలో చనిపోయిన మిషనరీలవైపు చూడండి. ఉత్తర ధృవమున, అదిగో మంచుతో గడ్డకట్టే ప్రాంతములలో చనిపోయిన వారి వైపు చూడండి. ఆ మైధానములో ప్రపంచమంతటా, కాంగోలో, ప్రపంచ మంతటా చనిపోయిన వారి వైపు చూడండి. వారు ప్రతి స్థలములో చైనా, జపాన్‌లో ప్రపంచమంతటా చనిపోయియున్నారు. మరియు ప్రభువు యొక్క రాకడ విశ్వవ్యాప్త మైనదిగా, ఈ ఎత్తబడుట జరుగుతుంది.

మార్పును గమనించండి! "అక్కడ మంచము మీద ఇద్దరు వుంటారు, నేను ఒకరిని తీసుకొంటాను, ఒకరిని విడిచిపెడతాను." అదే సమయములో, " ఇద్దరు పొలములో యుంటారు. నేను ఒకరిని తీసుకొంటాను, ఒకరిని విడిచి పెడతాను", ఒకరు భూమియొక్క చీకటివైపున మరియు మరియొకరు భూమి యొక్క వెలుగువైపున (లూకా 17:34-36). అది విశ్వవ్యాప్తమైన ఎత్తబడుటగా యుంటుంది. అవును, సంఘము అంతా ఏకముగా కలిసి, దాని తరువాత, పునరుద్ధానము తరువాత, ఎత్తబడుటలోనికివస్తుంది. (14)

నీవంటావు," పరిశుద్ధాత్మ ఒక ముద్రయేనా? ఎపెసీ 4:30 చెప్పింది, దేవుని యొక్క పరిశు ద్ధాత్మను దుఃఖ పర్చకుడి, ఏలయనగా విమోచనా దినము వరకు మీరు ఆయన యందు ముద్రించబడియున్నారు". అదే నిజమైన, ఈష్టరు

ముద్రయైయున్నది. అది పాపమునకు వెల చెల్లించబడిన దాని చూపుతుంది, నీ కొరకు, మరియు దేవుడు నిన్ను అంగీకరించియున్నాడు. మరియు ఎ పరిశుద్ధాత్మ ద్వారా నీవు క్రీస్తులోనికి ముద్రించబడియున్నావు. పాపము ముగించబడింది. నిత్యమైన ముద్రముగించబడియున్నది. ఇప్పుడు, ఈ రోజునే మనము పునరుద్ధానము చెందియున్నాము. దేవుని " యొక్క కార్యములపై మనము ఎందుకు అలాటి సమయమును కలిగియుండలేదు? ఏలయనగా మనము పునరుద్ధానమును పొందియున్నాము, ఆయన ఎవరిని ముందుగా ఎరిగెనో, వారిని ఆయన పిలిచెను, ఎవరిని పిలచెనో వారిని నీతిమంతులుగా తీర్చెనుబీ ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమ పర్చెను" (రోమా 8:30) అలాగైతే ఇప్పుడు మనము పునరుద్ధానము చెందియున్నాము. మనము లోపలనుండి బయటకు పునరుద్ధానము చెందియున్నాము, బయటనుండి లోనికి కాదు. ఓ నీవు గమనించావా, ఈ విధముగా బయట ముద్రించబడుటకాదు, కాని లోనికి ముద్రించబడ్డాము. ఇప్పుడు మనము పునరుద్ధానము చెందియున్నాము. ఇది వరకే పునరుద్ధానము చెందియున్నాము. " ఇప్పుడు మనము ఆత్మసంభంధమైన పునరుద్ధానములో ఆయనతో లేపబడియున్నాము. నీకు ఎలా తెలుసు? బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది. ఆమెన్," బ్రతికించబడుట, అను మాటకు భావము . ఏమిటి? "బ్రతికించబడుట" అనగా భావము పునరుద్ధానము అది నిజము, ఇప్పుడే తిన్నగా ఇది " వరకే మనము పునరుద్ధానము చెందియున్నాము. క్రీస్తు యేసులో పరలోకపు స్థలములలో కూర్చొండి. యున్నాము (ఎఫెసీ 2:6) మనము ఎలా యున్నాము? ఒకే ఆత్మ ద్వారా మనము బాప్తిస్మము ఎ పొందియున్నాము, మరియు నిత్యత్వమంతటా ముద్రించబడి యున్నాము. ఇప్పుడు మనము ఆత్మ సంభంధముగా లేపబడియున్నాము. మనము దేనినుండి లేపబడ్డాము? పాప జీవితము నుండి: ఎ " మనము ఒకప్పుడు పాపులమైయుంటిమి మరియు లో కార్యములను ప్రేమించాము.

ఇప్పుడు, దానినే దేవుడు ఆయన సంఘమునకు చేయుచున్నాడు. ఆయన ప్రజలకు పదును పెట్టుచున్నాడు. మరియు ఎంతపరిపూర్ణముగా తయారు చేయుచున్నాడనగా, ఆ తలరాయి, క్రీస్తువచ్చినపుడు, అది కట్టడముతో ఏకముగా అమర్చబడుతుంది, మరియు అప్పుడు మొత్తమునకు ఎ పునరుద్ధానము, సంఘము పైకి వెళ్ళిపోయినది. (9)

సాతానుడు నీకు ఎన్నడూ వేరైన దేనినీ చెప్పనియ్యవద్దు. మనము ఒకరితో ఒకరము భాగమైయుండి, మనము దేవునిలో భాగమై యున్నాము, మనము దేవుని రాజ్యము యొక్క సహపౌరులము, పునరుత్థానము యొక్క దీవెనలను ఏకముగా అనుభవించుచున్నాము.

ఇప్పుడు మనము ఇదివరకే పునరుత్థానము చెందియున్నాము. దేవుడు ఆయనను లేపినప్పుడు, ఆయన నిన్ను లేపాడు, కుమారుడు సరిగ్గా ఇప్పుడు నీ మీదయున్నాడు (రోమా 6:4-6) ఇప్పుడు ఆయనయున్నట్లుగా సంపూర్ణముగా ఆదినమున పునరుత్థానము చెందుటకు, నీవు మొగ్గలు తొడుగు జీవితమునకు ఎదుగుచున్నావు. నీ మూలములను ఇప్పుడు నీవు కలిగియున్నావు. ఎలా నీకు తెలుసు? నీ ఆత్మమార్పు చెందియున్నది. అది కాదా? నీ శరీరము దానికి విధేయత చూపుతుంది. అధికాదా? దేని క్రింద విధేయతలోనికి ఒక సంఘము క్రిందకా? వాక్యము క్రిందకు, అదే జీవమై యున్నది. అలాగైతే ఇప్పుడు నీవు మృతులలో నుండి పునరుద్ధానము చెందియున్నావు.

మనమంతయూ ఏకముగా పునరుత్థానము చెంది, మన ఆత్మలు మన శరీరమును విడిచినప్పటికి మనము అంత్యదినమున లేస్తాము, మన శరీరములు తుప్పుపట్టినా, అవి దూళిలోనికి వెళ్ళినా, అవి కాల్చబడినా, అవి సముద్రము అడుగున యున్నా, బైబిలు చెప్పింది, ఒక దూత సముద్రపై తన పాత్రను క్రుమ్మరించగా, మృతి చెందిన వారందరూ పైకి వస్తారు. మనలను ఎంతగానో ప్రేమించిన ఆ దేవుని నుండి మనలను ఏదియు వేరుచేయదు లేక మనలను దాచదు (రోమా 8:35-39) (1)

ఇప్పుడు, గమనించండి. ఈ గొప్ప దేవుని యొక్క కదిలే శక్తి, ఒక దేవుని యొక్క కుమారునిలోనికి వచ్చినప్పుడు, అది అతనిని బ్రతికిస్తుంది, జీవాత్మ అతనిలో ప్రవేశిస్తుంది. అప్పుడు అది ఏమి చేస్తుంది? అది పరలోకపు స్థలములలో అతని కూర్చుండ పెడుతుంది, ఇప్పుడే తిన్నగా వారు కూర్చొన బోవుటకాదు, ఇప్పుడే మనము కూర్చొని యున్నాము. ఇప్పుడు మనము ఇదివరకే పునరుద్ధానము చెందియున్నాము, డైనమిక్సు (అనగా భావము యంత్రమును మండించే శక్తి) మరియు

మెకానిక్సు (అనగా భావము యంత్రము) వెళ్ళి పనిచేసి మనలను బ్రతికించియున్నది, మరియు మనము ఆయన ఆత్మ ఎక్కడయున్నదో, ఆ దేవుని యొక్క సముఖమునకు బ్రతికించబడి యున్నాము. ఇప్పుడు క్రీస్తుయేసులో పరలోకపు స్థలములలో మనము ఏకముగా కూర్చొండి యున్నాము, క్రీస్తుయేసులో, మృతులలో నుండి లేపబడి, అక్కడ కూర్చొనియున్నాము. మనము దానిలో ఒక భాగమైయున్నాము. నీవు వధువులో ఒక భాగమైయున్నట్లైతే, నీవు భాగమైయున్నావు. కారణమేమనగా వధువు, వరునిలో భాగమైయున్నది. నీకు తెలుసు (ఎఫెసీ 5:30-32), కాబట్టి మనము కనుగొనున దేమనగా, అది అదే కార్యమై యున్నది. ఈ దినమున ఆమెకొరకు ముందుగా ఏమిచెప్ప బడినదో. ఖచ్చితముగా దానినే ఆమె చేస్తుంది. ఒక లవొదొకియగా, ఒక నులివెచ్చనిదానిగా, ఎంతమాత్రము ఆమె యుండదు.

కాని ఆమె దేవుని కొరకు మండుతూ యుంటుంది. ఆమె దేవుని యొక్క ఆత్మతో ముందుకు కదులుతుంది. అక్కడ ఒక సృష్టి యున్నట్లైతే, అక్కడ ఒక సృష్టికర్త యుండవలసి యున్నాడు (కొలస్సీ 1:15-17). అక్కడ ఒక సృష్టి యున్నట్లైతే, అది ఒక సృష్టికర్త ద్వారా తయారు చేయబడింది. ఏమనిషి పన్నియైనా తన్నుతాను ప్రతిబింభిస్తుంది. అతడు ఒక మంచి మెకానిక్ అయితే, అతడు మంచివనివేస్తాడు. నీ పని కేవలము నిన్ను ప్రతిభింభిస్తుంది. మరియుదేవుని యొక్క సృష్టి దేవునిని ప్రతిభింభిస్తుంది. దేవుడు సమస్తమును ఒక ఉద్దేశ్యము కొరకు చేశాడు. దేవుని యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చిన సమస్తమూ, అది చనిపోయినపుడు, అది ఒక పునరుత్థానము కలిగి యుంటుంది. ఒక దానిని నాకు చెప్పండి.. ఒక మనిషి దేవుని యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చినట్లైతే, ఏదైనను యున్నంత నిశ్చయముగా అక్కడ ఒక పునరుత్థానమున్నది. నీవు చేసే ఒకే కార్యమేమనగా, సరిగ్గా ఇప్పుడు యున్నట్లుగా, దేవుడు సమయము కొరకు కనిపెట్టు చున్నాడు. సువార్తను ఎన్నడూ వినని అన్యులు, ఆసమయములో లేపబడతారు. క్రీస్తు మరియు ఆయన

వధువు వెయ్యేండ్ల పాలనలోనికి తిరిగి వచ్చినపుడు మరియు దేవుని యొక్క కుమారులు ప్రత్యక్ష పర్చబడతారు. అతడు ఏలవలసియున్నట్లైతే, అతడు తప్పక దేనిమీదనో ఏలుబడి చేయవలసి యున్నది. అతడు ఒక్క రాజ్యమును కలిగియున్నాడు.

“వారు క్రీస్తుతో ఏలుబడి చేశారు మరియు పరిపాలించారు”. “ మరియు క్రీస్తు ఇనుప దండముతో రాజ్యములను ఏలును (ప్రకటన 2:26–28: ప్రకటన 5:9–10) కీర్తన 2 అ॥) ఆయన ఇక్కడయున్నప్పుడు కలిగి యున్నట్లుగా, దేవుని యొక్క కుమారులు అధికారముతో ప్రత్యక్ష పర్చబడతారు. ఆ ఏలుబడిలో వెయ్యేండ్ల పాలనవస్తుంది (ప్రకటన 20:4–6, రోమా 8:18–21),

Reference:

[1]"Rising Of The Sun", pg.29, 50, par. 201+345-347
[2] "Letting Off The Pressure" (62-0518), par. 112.
[3]"Jehovah Jireh Part 1 (62-0705), par. 12
[4]"Going Beyond The Camp", par. 22
[5] "God In Simplicity", Seal's Bk. pg. 58
6. Questions And Answers (59-1223), Q-No. 105, COD pg. 507
[7] "Israel and the Church 2, (53-0326), 76–80.
8]"Remembering The Lord", par, 35-44.
9]"True Easter Seal" (61-0402), par. 138-143, 124-134
[10]"Invisible Union Of The Bride", pg. 46+55, par. 325+379
[11]"Rev. Ch.5 Pt.l, Bruised Serpent", par. 108
[12] "Q&A On The Holy Ghost", COD pg. 411
[13]" Seven Church Ages (54-0512), par. 97
[14] "Questions And Answers" (64-0823M), Q-No. 240, COD pg. 933 - 935
[15] "God's Provided Place Of Worship" (65-0425), par. 137
[16] "Questions And Answers (62-0527), COD pg. 723

Spiritual Building-Stone No. 134 (New 2016) from the Revealed Word of this hour, compiled by : Gerd Rodewald, Friendenstr, 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) Mylavarames Krishna Dist, A.P.Pin-521 230.

Cell: 8919519207, email: dkattupalli@gmail.com